ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 25 జూన్, 2025 | పేజీలు :08

## సిఎం, టిపిసిసిలను కలిసి నాయకులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌లను కలిసినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశ వేణు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కోసం పలు అంశాలు చర్చించినట్లు తెలిపారు.

# జమ్మికుంట పోలీస్‌స్టేషన్ తనిఖీ




**ప్రజాపక్షం/జమ్మికుంట:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎసిపి మాధవి, ఇన్‌స్పెక్టర్ నిరంజన్ పూల మొక్కను అందించి కమిషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్‌స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించి పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి కేటాయించబడిన రెయిన్ జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సిసి కెమెరాలను పోలీస్‌కమిషనర్ ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించబడి, 24 గంటల పాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చోట్ల సిసి కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ వెల్లడించినట్లు కమిషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇకన్‌స్పెక్టర్ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకన్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సిసిటిఎన్ఎస్ (సిసిటిఎన్ఎస్) లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సిసిటిఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ సమన్ల జారీ, టిఎస్ కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సిడిఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తిస్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్షించారు. వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాలను తెలుసుకుని విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి అని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రైతు భరోసాతో 1,24,292 మంది రైతులు..


# రూ.145 కోట్ల లబ్ధి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద రూ. 145 కోట్లకు పైగా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 1,24,292 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.145 ,24 ,03,068= 00 డబ్బులు జమ అయ్యాయనిపేర్కొన్నారు.

# దొంగలు హల్ చల్



మంథనిలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథనిలో వరుస దొంగతనాలుప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గద్దలపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన వృద్ధురాలు కందుకూరి లక్ష్మి భాయ్ (62) ఇంట్లో గత కొద్ది రోజుల క్రితమే దొంగలు చోరికి పాల్పడి రెండు తులాల బంగారు మెడతాడు ఎత్తుకెళ్లిన ఘటన మరువకముందే, మరో చోరీ కేసు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంథని పట్టణానికి చెందిన ఇల్లందుల వెంకటేశ్వర్లు ఈ నెల 22న కుటుంబంతో కలిసి పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లాడుసోమవారం రాత్రి తిరిగి వచ్చి చూసేసరికి ఇంట్లో టీవీ, ల్యాప్టాప్, ట్యాబ్, వెండి వస్తువులు, రూ. 20 వేల నగదు చోరీకి గురయ్యాయని గమనించాడు. మొత్తం దొంగలు ఎత్తుకెళ్లిన వస్తువుల విలువ సుమారుగా రూ. 95 వేలుగా ఉంటుందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంథని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారం రోజుల వ్యవధిలోనే రెండోసారి దొంగతనం ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు భద్రతపైఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సమ్మె నోటీసు ఇచ్చిన మునిసిపల్ కార్మిక సంఘాల జెఏసి

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**కేంద్రంలో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు, కనీస పెన్షన్ 9 వేల అమలుకోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం జులై 9న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. మంగళవారం మునిసిపల్ కార్మిక సంఘాల (ఏఐటియుసి, సిఐటియు, టియుసిఐ) జేఏసి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం మేనేజర్‌కి జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై.ఓమయ్య, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎం. సుధాకర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రమేష్‌బాబు మాట్లాడుతూ పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా, కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు జాతీయ కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో మునిసిపల్ కార్మికులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పి.హనుమాండ్లు, రాధాకుమార్, భానుచందర్, గణేష్, డి. కిరణ్, ఎన్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

జగిత్యాల జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ద్యావన్ పల్లి సరోజ



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం అన్నపూర్ణ మండల సమాఖ్య సమావేశం మంగళవారం రోజున సెర్ప్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా ఉండాలని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను అందుకోవాలని, లకపతి దీదీ, లోకోస్ యాప్, పుస్తకాల నిర్వహణ, ఉల్లాస్‌టాస్ సర్వే, ఆడిటింగ్ తదితర సెర్ప్ కార్యక్రమాలు, మండల సమాఖ్య నిర్వహణ బాధ్యతలు తదితర అంశాలను జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ద్యావన్ పల్లి సరోజ, ప్రధాన కార్యదర్శి దుంపెట గంగజల పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో మండల ఏపియం వోదెల.గంగాధర్, సి.సి.పి. గంగారాం, జి.శ్రీనివాస్, బి. మరియా, పి.విద్యాసాగర్, రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ, అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశవేని గంగజల, శ్రీలత, కవిత, సునీత, సిబ్బంది పద్మ, సురేందర్, జగిత్యాల మండల గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు తదితరులు హాజరయ్యారు.

## యాంటీ డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం మాదకద్రవ్యాల నివారించాలి.. ఆరోగ్యమైన జీవన విధానాన్ని అవలంభించాలి అనే సందేశంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, సమస్యలపై విద్యార్థులకు వివరించారు. అంతకు ముందు యాంటీ డ్రగ్స్ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై శేఖర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు ప్రభాకర్ రాజు, సతీష్ కుమార్, మహేందర్, కనకలక్ష్మి, నాగలక్ష్మి, జ్యోతి, మధుకర్‌పాల్గొన్నారు.

## అంకుసాపూర్‌లో పిఎం జన్‌మన్‌పై గ్రామసభ

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** పిఎం జన్‌మన్ పథకంలో భాగంగా మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలోని నారాపూర్‌లో పివిటిజిల అభివృద్ధికై ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శి సంధ్య ప్రధానమంత్రి జన్‌మన్ పథకం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి ప్రజలకు వివరించారు. గృహాలు, ఆవాసాలకు సురక్షితమైన గృహనిర్మాణం, స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యంతో పాటు పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, అలాగే మెరుగైన రహదారి, టెలికాం అనుసంధానం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు వంటి ముఖ్య సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎం వెంకటలక్ష్మి, టీచర్ హీన, ఎడబ్ల్యూటి కవిత, ఆశ మంజుల, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ నిర్వీర్యానికి పాల్పడే చట్టాలను రద్దు చేయాలి

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే చట్టాలను వెంటనే రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. త్రివేణి డిమాండ్ చేశారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొంటాయని వెల్లడిస్తూ, మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. త్రివేణి మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారువినతిపత్రం అందజేసినవారి లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, అంగన్వాడీ జిల్లా నాయకులు సువర్ణ రా థోడ్, అంజలి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనిత పాల్గొన్నారు.

## తాండూర్ విద్యుత్ శాఖ నూతన చరవాణి నెంబర్లు ప్రకటించిన ఎఇ

**ప్రజాపక్షం / తాండూర్ :** తాండూర్ మండలంలో విద్యుత్ శాఖ అధికారుల చరవాణి నంబర్లు మారినట్లు ట్రాన్స్‌కో ఎఇ జాన్ ప్రకటించారు. విద్యుత్ శాఖ నుంచి సేవలందిస్తున్న అధికారులు, సిబ్బంది సేవలకు సంబంధించి పాత నంబర్లను రద్దు చేసి, నూతన నంబర్లు కేటాయించామని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సందేహాల పరిష్కారానికి ఈ నూతన నంబర్లను సంప్రదించాలి. పాత నంబర్లు అమలులో లేవని స్పష్టం చేశారు. తాండూర్ ట్రాన్స్‌కో ఎఇ జాన్ 8712487055, తాండూర్ లైన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య (తాండూర్ ఐబీ, రాజీవ్ నగర్, బోయపల్లి, చౌటపల్లి, బోయపల్లి బోర్డు) 8712484135, లైన్ మెన్ డి.గిరిబాబు (తాండూర్ ఐబీ, రాజీవ్ నగర్, బోయపల్లి, చౌటపల్లి, బోయపల్లి బోర్డు) 8712484136, రేచిని లైన్ ఇన్స్పెక్టర్, కిష్టంపేట లైన్ మెన్ ఇంచార్జ్ ఎం.చంద్రయ్య (కిష్టంపేట, తంగళ్లపల్లి, మాదారం, కొత్తపల్లి, కాసిపేట, ద్వారకాపూర్, మాదారం 3ఇంక్లైన్, నర్సాపూర్, రేచిని, గంపలపెల్లి, అచలాపూర్, కొమ్మగూడెం, గోపాల్ నగర్, అన్నారం) 8712484133, రేచిని లైన్ మెన్ శైలేష్ (రేచిని, గంపలపెల్లి, అచలాపూర్, కొమ్మగూడెం, గోపాల్ నగర్, అన్నారం) 8712484134, తాండూర్ సబ్ స్టేషన్ 8712484139, రేచిని సబ్ స్టేషన్ 8712484137, మండల ప్రజలు ఈ నూతన నంబర్లను గమనించి, అవసరమైన సమయంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వీటిని వినియోగించాలన్నారు.

## రైతులకు రూ.12,000 భరోసా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



**ప్రజాపక్షం / కెరిమెరి:** రాష్ట్రంలోని 67.01 లక్షల మంది రైతులకు రూ.8,284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేయడం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం కోమురంభీమ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదేశాల మేరకు కేరమేరి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌక్ వద్ద నిర్వహించిన రైతు విజయోత్సవ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సభలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిర్ అహ్మద్ మాట్లాడుతూ, దేశ చరిత్రలోనే ఎకరాకు రూ.12,000 రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్రం కుసుమ్ రావ్, మాజీ జడ్పిటిసి ఆత్రం లక్ష్మణ్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు ఆత్రం లింబా రావ్, జలపతీ జగన్నాథ రావ్, తిరుపతి విశ్వనాథ్, పాలక్ రావ్, ఖుత్బుద్దీన్, మారుతి, బాబునాయక్‌సుదర్శన్ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలంటూ ఐఎన్‌టియుసి శ్రీరాంపూర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన ప్రసంగించారు. వర్క్‌షాప్‌లో గతంలో మహిళా ఉద్యోగులు నిర్వహించిన వైండింగ్ సెక్షన్‌ను తిరిగి ప్రారంభించి, తగిన వైర్లతో పాటు అవసరమైన మెటీరియల్స్‌ను సమకూర్చాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గ్యారేజ్ ముఖద్వారం తెరిచి, సెక్యూరిటీ సదుపాయాలు కల్పించాలన్నారు. వర్క్‌షాప్‌లో 300కు పైగా ఉద్యోగులు పనిచేస్తున్నందున వారికి అనువుగా క్యాంటీన్‌లో కుకింగ్ సెక్షన్ ఏర్పాటు చేయాలని, చాయ్, అల్పాహార వసతి కల్పించాలన్నారు. మోటార్ వెహికల్ డ్రైవర్లకు యూనిఫార్ములు, షూలు వెంటనే పంపిణీ చేయాలన్నారు. కంపెనీ లారీలు, ఇతర వాహనాల మరమ్మత్తుల కోసం తగిన స్పేర్ పార్ట్స్‌ను సమృద్ధిగా సరఫరా చేయాలన్నారు. అనంతరం బెల్లంపల్లి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సమ్మయ్య మాట్లాడుతూ, కార్మికుల హక్కులను కాపాడేందుకు యూనియన్ నిబద్ధతతో పోరాడుతుందని చెప్పారు. యాజమాన్యం స్పందించకపోతే తీవ్ర చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు .కేంద్ర నాయకులు గరిగే స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు, మీడియా ప్రతినిధి తిరుపతి, ఫిట్ కార్యదర్శి బి. రమేష్, సతీష్, రామస్వామి, రాజేష్ పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా గజానంద్ నియామకం

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా గజానంద్‌ను నియమించినట్లు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న 56మంది అధికారులకు గ్రేడ్ 3మున్సిపల్ కమిషనర్ హోదాలో పదోన్నతులు కల్పిస్తూ, పలు ప్రాంతాలకు బదిలీలు చేపట్టినట్లు తెలిపింది. గజానంద్‌ను ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి నియమించినట్లు పేర్కొన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న భుజంగరావు ఆసిఫాబాద్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతుల క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో మంగళవారం రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, అలాగే ఎంఎల్‌ఎ బొజ్జు పటేల్ చిత్రపటాలకు కూడా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాలలో సంబరాలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** తెలంగాణ ప్రభుత్వం బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయడంతో రైతుల కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ అన్నారు. కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్, రైతులు జనార్దన్, అంజయ్య, రవి తదితరులున్నారు. ఫోటో పిడిపిఎల్ 09

**పెద్దపల్లి టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచాకాల్చి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా రైతు సంబరాలను కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూషణవేణి సురేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, కద్దర్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, తూముల సుభాష్, నెత్తెట్ల కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరే సంతోష్, ముత్యాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో కీలక పురోగతి



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామంలో జరిగిన దొంగతనం కేసుల గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 8న జరిగిన దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి మొత్తం 27.5 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి.వంశీకృష్ణ తెలిపారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించారు. తాజాగా మంగళవారం ఏ3 నిందితుడు గన్నేరువరం మండలం హన్మాజిపల్లికి చెందిన అమ్మిగల్ల ప్రశాంత్, ఏ4 నిందితుడు మానకొండూర్‌కు చెందిన బొడ రాజశేఖర్‌ను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 4 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని అనంతరం జైలుకు తరలించినట్లు ఎస్సై బి.వంశీకృష్ణ తెలిపారు. ఇందుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతుందని, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఎస్సై బి.వంశీకృష్ణ, సిసిఎస్ ఎస్సై శ్రీనివాస్, సిసిసి ఎస్సై నాగరాజు, పోలీసు సిబ్బందిని చొప్పదండి సిఐ ఎ.ప్రదీప్ కుమార్ అభినందించారు.

# జగిత్యాల ఐఎంఏ సేవా కార్యక్రమాలు

## ఇఎన్‌టి డా.శ్రవణ్ కుమార్ అభినందించిన జగిత్యాల ఐఎంఏ డాక్టర్స్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** "ఆవో గావ్ చలో" అనే గొప్ప కార్యక్రమానికి జగిత్యాల ఐఎంఏ డాక్టర్స్ అసోస్సియేషన్ వారు శ్రీకారం చుట్టారు. అవో గావ్ చలో జగిత్యాల ఐఎంఏ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేస్తూ జగిత్యాల ఐఎంఏ డాక్టర్స్ సేవ కార్యక్రమాలతో తమ ఉన్నత్తిని చాటుతున్నారు. ఈ నెల 15వ తేదీన అంతార్గం గ్రామంలో జరిగిన ఉచిత ఆరోగ్య శిబిరం సందర్భంగా జగిత్యాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జి. హేమంత్ ఒక అద్భుతమైన ప్రకటన చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరానికి హాజరైన వారికి అవసరమైన ఏవైనా అవసరమైనచో శస్త్రచికిత్సలను జగిత్యాల ఐఎంఏ డాక్టర్స్ సభ్యులు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో అంతార్గం గ్రామానికి చెందిన భూపెల్లి లక్ష్మ ణ్ 65 సం లకు కుడి చెవి వినికిడి లోపంతో ఇ.ఎన్.టీ సర్జన్ డా. వి.శ్రవణ్ కుమార్ శ్రవణ్ ఇ.ఎన్.టీ జెనరల్ హాస్పిటల్ జగిత్యాల వారి ద్వారా క్రానిక్ సప్యురేటివ్ ఓటిస్ మీడియా (CSOM) ఉన్నట్లు నిర్ధారణ చేయగా లక్ష్మ ణ్ కి ఈ నెల 18 తేదీన ఆపరేషన్ ను పరీక్షలు, మందులు ఎటువంటి ఖర్చు లేకుండా చేయడం జరిగింది. సోమవారం సాయంత్రం డిశ్చార్జ్ సమయంలో డాక్టర్ వి.శ్రావణ్ కుమార్ కు ఐఎంఏ జగిత్యాల డాక్టర్స్ కి లక్ష్మ ణ్ అతని బంధువులు ధన్యవాదాలు తెలిపారు.పేదలకు నిస్వార్థ సేవ చేసినందుకు డాక్టర్ వి. శ్రావణ్ కుమార్‌ను డాక్టర్ జి. హేమంత్, పలువురు ప్రముఖులు అభినందించారు. అవసరమైన వారికి నాణ్యమైన వైద్యం అందించడంలో జగిత్యాల ఐఎంఏ డాక్టర్స్ ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా.సుధీర్ కుమార్, జనరల్ సర్జన్ డా. వెంకటేశ్, శ్రవణ్ ఇ.ఎన్.టీ జెనరల్ హాస్పిటల్ సిబ్బంది సుభాన్, పవన్, విజయ్, అంజుమ్, అర్చన, రోగి బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# దాహార్థిని తీరుస్తున్న మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో గ్రామాల్లోని కాలనీల్లో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ బోర్లు వేయిస్తు ప్రజల దాహార్థిని తీరుస్తు అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నారు. బుగ్గారం మండలంలోని యశ్వంత్‌రావుపేట్, గంగాపూర్ గ్రామాలలో నీటి సమస్య వున్న ప్రాంతాలలో బోర్లు వేపించగలరని స్థానిక ప్రజలు మంత్రి లక్ష్మ ణ్‌కుమార్‌కు విన్నవించగా వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ బోర్‌ను ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మాజీసర్పంచ్ గాలిపెల్లి రాయమల్లు, యశ్వంత్‌రావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉరుమట్ల సంతోష్, గంగాపూర్ గ్రామ అధ్యక్షులు అడ్డగట్ల సుభాష్, రెంటం శ్రీధర్, బండారి మహేష్, గుర్రపు తిరుపతి, కమ్మరి గంగన్న, గోలి రాజన్న, శిరవేణి పెద్ద నర్సయ్య, మామిడాల శ్రీనివాస్, గుర్రపు రమేష్, గోళం రాజేంధర్, దాసరి శంకరయ్య, సాకలి ప్రకాష్, గోలి తిరుపతి, కట్ట శ్రీనివాస్, చిన్న కట్ట తిరుపతి, కట్ట గంగారెడ్డి, ఓరుపుల లచ్చన్న, గరిస దుబ్బరాజం, ఓడ్దేపల్లి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసేవలో..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** బీఆర్ఎస్ నాయకుడు సింగిల్విండో చైర్మెన్‌గా కొనుసాగుతున్న గుండారపు కృష్ణారెడ్డి ప్రజాసేవకు అంకితమయ్యారు. మండలంలో ఏపార్టీ చెందిన వ్యక్తినైనా ఆప్యాయంగా పలుకరిస్తాడు. ఆపదలో నేనున్నని ముందుకు వస్తాడు. అలాంటి నైజం అతనిది. ఇటివల గుండం శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో మరణించగా సహాయం చేశారు. అతడు కాంగ్రెస్‌కు చెందిన పార్టీ వ్యక్తి అయినా మానవతాదృక్ఫథంతో అంత్యక్రియలకు ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. అతడిని పరామర్శించి ఓదార్పునివ్వడం నిజంగా ఎంతో సంతృప్తి నిచ్చారని నాయకత్వ లక్షణాలు కృష్ణారెడ్డికి వందశాతం ఉన్నాయని గుండం శ్రీనివాస్ కొనియాడారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** యువతతో పాటు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల టౌన్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టార్ కరుణాకర్ అన్నారు. ఈనెల 20 నుండి 26 వరకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఓల్డ్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి, సిగరెట్లు, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని సూచించారు. గంజాయి నిలువలను గుర్తించినచో 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండని తెలిపారు. మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు అలవాటు పడితే మాన్పించాలని , మత్తు పదార్థాల ద్వారా మెదడు, నరాల వ్యవస్థ దెబ్బతింటుందని దాని ద్వారా మన ఆరోగ్యం పాడవుతుందన్నారు. విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి సందర్భాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలని కరుణాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలున్నాయని తెలిపారు. ఈ సందర్బంగా సీఐ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, పిఆర్‌టియు టిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్‌రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేంధర్, సంజీవయ్య, మల్లిఖార్జున్, విద్యాదేవి, అరుణ, రజిని, సావిత్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు . జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బందితో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సర్వేలో జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు సేకరించి మందులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్, వైద్యాధికారీ శ్రీకాంత్, సహాయ మలేరియా అధికారి అయిల సత్యానారాయణ,హెచ్ ఈ శ్రీదర్, సూపర్వైజర్లు మురళీ, శ్యామ్ శ్రీనివాస్, నరేందర్,హెచ్ ఏ స్యనారాయణ వైద్యసిబంది ,ఏఎన్ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో రైతు సంబురాలు



**ప్రజాపక్షం/చొప్పదండి:** పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతును రాజుగా చేయాలన్న గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నారన్నారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశారన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు గుర్రం రమేష్, కడారి శంకర్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, దూస కైలాషపతి, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, పత్తిపాక నరేష్, జక్కుల అనిల్, చుప్పా శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, హన్మంతురెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు కొత్త దామోదర్ రెడ్డి, మారు తిరుపతిరెడ్డి, మచ్చ రమేష్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, పాలూరి ప్రసాద్ , కొట్టె చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్, సంబోజి సునీల్, చన్‌పాషా, బండారి రాజేష్, చాంద్ పాషా, బొడిగె తిరుపతి, నూనె చందు, రాజన్నల తిరుపతి, నరుకుల్ల గంగరాజు, చీకట్ల గంగరాజు, జహంగీర్, ఎండి రజాక్ తదితరులున్నారు.

# రైతుభరోసా సంబరాలు

## మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ

**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికి పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లుగానే 9 రోజుల్లో రెతుభరోసా నగదు బదిలీ పూర్తిచేశామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రతిపక్షాలకు ఇవేమీ కడపడటంలేదా..?**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి :** రైతులకు మేలు చేసే ప్రభుత్వంపై బురదజల్లడమేనా? అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి చోప్పరి సదానందం ధ్వజమెత్తారు. మంగళవారం సా:4 గంటలకు రైతు భరోసా సంబరా లు ఘనంగా నిర్వహించారు. 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించిన విషయాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రహదారికి అడ్డుగా మట్టి కుప్పలు

## ఇబ్బందుల్లో వాహనదారులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం నుండి మంథనికి వెళ్లే ప్రధాన రహదారి అయిన కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద భారీగా రోడ్డుపై గుంతలు ఉండడంతో మట్టి కుప్ప లు పోశారు. కానీ పోసిన మట్టి కుప్పలను చదును చేయలేకపోవడంతో మట్టి కుప్పలు అలాగే ఉండి ఎదురుగా భారీ వాహనాలు బస్సులు, లారీల తో పాటు ఇతర వాహనాలు వచ్చే సమయంలో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై పోసిన మట్టి కుప్పల వల్ల వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని ఎలాంటి ప్రమాదం జరగక ముందే మట్టి కుప్పలను చదును చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కి మంథని విద్యార్థి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎఎంఎంఎస్) టెస్టుకు బాలికల ఉన్నత పాఠశాల మంథని లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడ్ల కీర్తనప్రియ ఎంపిక కావడం జరిగింది. గత నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షా ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. వీటిలో మంథని మండలంలో ఒకే విద్యార్థి ఎంపిక కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభగల పేద విద్యార్థులకు అందించే ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు నాలుగు సంవత్సరాల పాటు అందుతాయి భవిష్యత్తు చదువు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ ను ప్రవేశపెట్టింది. ఈ స్కాలర్షిప్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన కీర్తనా ప్రియను ఆమె తల్లిదండ్రులను , విద్యార్థిని ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలోఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# పర్యావరణ పరిరక్షణ కమిటీ నియామకం

**ప్రజాపక్షం/రామగుండం :** భారతీయ జనతా పార్టీ పర్యావరణ పరిరక్షణ కమిటి ఎన్‌టిపిసి(రామగుండం) మండల కన్వీనర్‌గా చిలువేరి అంజనేయులు, మండల కోకన్వీనర్‌గా కుడుముల సంజీవ్‌లను నియమించినట్లు పెద్దపల్లి జిల్లా కన్వీనర్ జంగ చక్రధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వీరికి నియమాక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో బిజెపి ఆధ్వర్యంలో చేపట్టబోయే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో వీరూ క్రియాశీలకంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన కోరారు.

# చెరువును తలపిస్తున్న హైస్కూల్ రహదారి



పైప్‌లైన్ లీకేజీతో ప్రజాపక్షం/ఇల్లందకుంట: ఇల్లందకుంట మండల కేంద్రంలో పైపులైన్ లీకేజీతో హైస్కూల్ రహదారి చెరువును తలపిస్తోందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము వాపోయారు. మంగళవారం రహదారిని సందర్శించి మాట్లాడుతూ రోజురోజుకూ అభివృద్ధి చెందే మండలంగా ఉండాల్సిన ఇల్లందకుంటలో అధికారుల నిర్లక్ష్యంతో ఆమడదూరంలో ఉంటోందన్నారు. పైపు లైన్ లీకేజీతో రహదారిపై గుంత ఏర్పడి అది చెరువును తలపించే విధంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోవాల్సిన అధికారులు గాలికి వదిలేయడంతో ప్రజలు తాగే మంచినీరు లీకేజీల ద్వారా మురుగునీరుగా పైపుల ద్వారా రావడం జరుగుతోందన్నారు. నిత్యం ఈ రహదారి వెంబడి మండల ఉన్నతాధికారులు, విధ్యార్థులు, గ్రామ ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని గొప్పగా చెప్పే అధికారులకు ఈ రహదారి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పైపుల లీకేజీ మరమ్మత్తులు చేసి రహదారిని బాగు చేయాలని కోరారు.

## రైతు కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/ఇల్లందకుంట: రైతు భరోసా నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేసిన సంధర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ నేతల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మాటల ప్రభుత్వం కాదు పేద ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వని నిరూపించిందన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం చూడడం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు, ఎక్కేటి సంజీవరెడ్డి, గూడెపు ఓదెలు, పెద్ది కుమార్, ధర్మకర్తలు గుడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎడ్ల కిషన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మీస రాజయ్య తదితరులున్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



ప్రజాపక్షం/జమ్మికుంట:స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంట కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరై మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణ కేంద్రంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధ్యయనం చేసి ఎక్కడికక్కడ నిర్దిష్ట కార్యచరణతో ఆందోళన, పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిరంతరం పోరాడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, నిరుద్యోగ సమస్యలతో పాటు ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. పంటల బీమా పథకాన్ని, మహిళలకు నెలకు రూ.2500 వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండో దఫా దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, చల్ల కుమార్ తదితరులున్నారు.

## నీటి శుద్ధి యంత్రం వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



ప్రజాపక్షం/రామడుగు:మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు తాగునీటి కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న 1995 96 బ్యాచ్‌కు చెందిన పూర్వ విధ్యార్థులు రూ.25 వేల విలువ చేసే నీటి శుద్ధి జల యంత్రాన్ని విరాళంగా అందజేశారు. ఈ సంధర్భంగా అప్పటి ఉపాధ్యాయులు భోగ మహేందర్ చేతుల మీదుగా నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం భోగ మునీందర్ మాట్లాడుతూ పూర్వ విధ్యార్థులు పాఠశాల సమస్యల పరిష్కారానికి, పాఠశాల అభివృద్ధికి చూపుతున్న చొరవను అభినందించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. పూర్వ విధ్యార్థులు బొమ్మరవేని తిరుపతి, ఆడెపు మనోజ్ కుమార్, గోనె శ్రీనివాస్, ఆరేటి సంతోష్, భారతం శ్రీనివాస్, వడ్లూరి శ్రీనివాస్, జిట్టవేణి వెంకటేష్, గాలిపెల్లి విజయ్, పెసరి తిరుపతి, జగన్, జబ్బార్, సుజాత, జ్యోతి, మల్లిక, మంజుల తదితరులున్నారు.

## ఎంఆర్‌పిఎస్ జెండా నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/జమ్మికుంట:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మండలంలోని వావిలాల వెంకటేశ్వర్లపల్లి, పాపక్కపల్లిలో నూతనంగా ఏర్పాటు చే స్తున్న జెండా నిర్మాణాలకు మంగళవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొ ట్టి పనులను ప్రారంబించారు. మూడు దశాబ్దాల పోరాటంతో ఎస్సీ వర్గీకరణ విజయం సాదించిన ఘనత మందకృష్ణ మాదిగదేనని కొనియాడారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇంచార్జి మంద రాజు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, ఎంఆర్ ఎపిఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, లక్ష దప్పుల వెయ్యి గొంతుకల రాష్ట్ర కోఆర్డినేటర్ రామ ంచ భరత్, కాంగ్రెస పార్టీ వావిలాల గ్రామ అధ్యక్షుడు వానరాశి జాన్, రెంటాల సంపత్ తదితరులున్నారు.

## ఇసుక అక్రమ రవాణాతో రహదారులు ధ్వంసం

### పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/ముత్తారం : ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాతో రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్లు ధ్వంసమై రోడ్లన్నీ బురదమయంగా మారడంతో కనీసం కాలినడకన నడవలేని పరిస్థితి నెలకొందని గౌడ కులస్తులు, గ్రామస్తులు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ శివారులోని మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అధికారులు మాత్రం చూచిచూడునట్లుగా మామూలుగా తీసుకుంటున్న తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఉన్న రోడ్డును అధికలోడుతో వెళ్తున్న ఇసుక రవాణా వల్ల పూర్తిగా రోడ్లు చెడిపోయి బురదమయంగా ఉండడంతో తాము నడవలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. ఇలాంటి అనుమతులు లేకుండాఅక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## అతిసార వ్యాధి నిరోధకంపై అవగాహన

ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పట్టణంలో గల జమ్మికుంట 1, కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల విధ్యార్థులకు అతిసార వ్యాధి నిరోదక అవగాహన కార్యక్రమం డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపధ్యంలో కలుషిత త్రాగు నీరు, అపరిశుభ్రత వాతావరణం వల్ల డయేరియా ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఐదేళ్ల లోపు పిల్లలందరినీ సర్వే చేసి గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింకు మాత్రలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు అరుణ, రత్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, ఏఎన్ఎంలు రాధ, వాణిశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు మల్లిక, కవిత, రమ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జరినా అంజ్, జ్యోతి, మనూజ, ఆశా కార్యకర్తలు సునీత, పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఇఒ



ప్రజాపక్షం/కొత్తపల్లి:మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈవో రవీందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ ఎస్సీ కాలనీలో మండల పరిషత్ పాఠశాల, ఎస్టీ హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో విధ్యార్థుల ప్రగతి ఆంగ్లం, తెలుగు బాషలలో స్థాయికి తగ్గట్లుగా చాలా బాగున్నాయన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలులను అభినందించారు. బడిబాటలో మరిన్ని ప్రవేశాలు పెంచాలని సూచించారు. ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి కిచెన్ రూంను, హాస్టల్‌ను పరిశుభ్రంగా ఉన్నందున హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను అభినందించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల స్థాయిలలో హాస్టల్ అడ్మిషన్స్ ఇంకా పూర్తి చేయాలని సూచించారు.

## విద్యార్థికి పుస్తకాలు అందజేత



ప్రజాపక్షం/కొత్తపల్లి:తండ్రి లేని చిన్నారికి పుస్తకాలు అందజేసి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తన ఉదారతను చాటుకున్నారు. కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామానికి చెందిన మిట్టపెల్లి శ్రీధర్ అనారోగ్య కారణాలతో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులున్నారు. తన బార్య కళ్యాణి పిల్లలను తన తల్లి ఇంటి వద్దే ఉంటూ ఆసిఫ్‌నగర్ సరస్వతి విద్యావిహార్ హైస్కూల్‌లో చేర్చి చదివిస్తున్నారు. ఒంటరి మహిళ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుంటే కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చిట్కూరి శ్రీనివాస్ తన స్వంత డబ్బులతో రూ.5 వేల విలువైన పుస్తకాలు కొనుగోలు చేసి అందజేసారు. చదువు భవిష్యత్తును మారుస్తుందని, బాగా చదువుకోవాలని విధ్యార్థికి సూచించారు. సామాజికవేత్త, ఆదర్శ రైతు చిట్కూరి శ్రీనివాస్, పెంటి శ్రీకాంత్, పాఠశాల కరెస్పాండెంట్ గాజుల తిరుపతిలున్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కృషి



ప్రజాపక్షం/జమ్మికుంట:తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట మండల కమిటీని ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి నియామకపు ఉత్తర్వులు అందజేశారు. జమ్మికుంట మండల ఉపాధ్యక్షులుగా యామ రవీందర్, బొమ్మకంటి రవీంద్రచారి, ప్రధాన కార్యదర్శిగా పాకాల మల్లారెడ్డిలను నియమించారు. ఈ సంధర్భంగా ఎక్కటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు. మండల అధ్యక్షుడు పొట్టాల మల్లేష్, టౌన్ అధ్యక్షుడు మారపల్లి అంజన్న, బొమ్మకంటి రవీంద్రచారి, పాకాల మల్లారెడ్డి, మొగిలి, మల్లయ్య, పవన్, జావేద్, రాజయ్య తదితరులున్నారు.



# రైతు భరోసా సంబురాలు..

## సారంగాపూర్ లో ఘనంగా

**ప్రజాపక్షం/సారంగాపూర్ :**సారంగాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రైతు సంక్షేమమే రాష్ట్రానికి సుభిక్ష అని మండల పార్టీ అధ్యక్షుడు బుల్లోడు నరసయ్య అన్నారు. ఇందులో దశరథ రాజేశ్వర్,అబ్దుల్ అది,బొల్లోజు నర్సయ్య,బోజా గౌడ్,రాజ్మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి,అట్ల పోతారెడ్డి,మారుతి రెడ్డి లింగరెడ్డి,సత్యపల్ రెడ్డి,లక్ష్మన్,నారాయణ్ రెడ్డి,శ్రీనివాస్ తదతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేశ్వరం రైతు వేదికలో

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,కాంగ్రెస్ మండల ఆయా నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయడంతో రైతులతో కలిసి లోకేశ్వరంలోని రైతు వేదికలో,మన్మద్ గ్రామంలో మాజీ ఎంపీపీ లలిత భోజన్న మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు వేయడంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్ సాయి ప్రసాద్ హర్ష ప్రసాద్ షఫీ కాంగ్రెస్ నాయకులు

# ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌కు సన్మానం..



**ప్రజాపక్షం/ముధోల్ :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జాదవ్ అనిల్ కుమార్‌ను మంగళవారం ఆసుపత్రి సిబ్బంది.ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇటీవలే హైదరాబాద్ పట్టణంలో సుమన్ టీవీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానంలో భాగంగా నవజాత శిశువులకు నియోజకవర్గ వ్యాప్తంగా అందించిన సేవలకు గాను బెస్ట్ డాక్టర్ అవార్డును అందుకున్నారు.దీంతో ఆసుపత్రి సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ అనిల్ కు మార్ జాదవ్ మరిన్నిసేవలు అం దించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైద్యులు సాయి సువర్ధన్,మల్లికార్జున్,హెడ్ నర్సులు పద్మ, సరోజ,కల్పన,రేణుక,ప్రేమలత, ఏఎన్ఎంలు అరుణ ,సునీ త,భీంభాయ్,స్టాఫ్ నర్సులు భూలక్ష్మి ,సాయి కృష్ణ, స్పంద న,టీబీ సూపర్వైజర్ లాలయ్య,ఆరోగ్య మిత్ర గోపి, అంబులెన్స్ డ్రైవర్ గడ్డం సుభాష్,శ్రీనివాస్,రాష్ట్రపాల్ తో పాటు తదితరులున్నారు.

# పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే జిల్లా స్థాయి పోలీసు

## డ్యూటి మీట్..ఎస్‌పి జానకి షర్మిల..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల జిల్లాలో మొట్ట మొదటి సారిగా పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా స్థాయి పోలీసు అధికారులు,సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటీ మీట్..నిర్వహించడం జరుగుతుందని,విధుల్లో రాణించాలంటే వృత్తినైపుణ్యం సాధించాలని ఆదేవిధంగా న్యాయనిరూపణ జరగాలంటే సరైన,అధారాలు,నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ అన్నారు.తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగా కంప్యూటర్,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్,ప్యాకింగ్ లిఫ్టింగ్ ,బాంబ్ డిస్పోజల్,పోలీస్ జాగిలాల విభాగంలొ ట్రాకిం గ్,ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో,ఫోటో,వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి.ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని తెలియాజేశారు.ఈ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించటం జిల్లాలో ఇదే మొదటి సారి కావున జిల్లా పోలీస్‌సిబ్బంది అన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకి మంచి పథకాలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,డిఎస్బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ఐలు రామ్ నిరంజన్ రావ్(అడ్మిన్),శేఖర్,రమేష్,రామ కృష్ణ,ఆర్ఎస్సైలు,డాగ్ స్క్వాడ్ బృందం,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొలకెత్తని విత్తనం.. లబోదిబోమంటున్న సోయా రైతు..



**ప్ర.జాపక్షం/నేరడిగొండ :** మృగశిర కార్తె పూర్తయి ఆరుద్రలో అడుగుపెట్టిన అన్నదాకు అన్ని అవంతరాలే ఏర్పడుతున్నాయి.పులకిచిన నేల తల్లికి తడి ఆరుతూ రైతన్నకు ఎనలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయని చెప్పాలి.ఒకవైపు వర్షాలు లేక ఆకాశం వైపు ఎదురుచూస్తున్న రైతన్న అదే అదును చూసిన కొంతమంది మండలంలోని డీలర్లు నాసిరకం విత్తనాలను అమ్మి రైతులకు ఎనలేని నష్టం తెచ్చారని అన్నదాతల ఆరోపిస్తున్నారు.నేరడిగొండ మండలంలోని తేజాపూర్,బుద్ధికొండ,తదితర గ్రామాలలో ఒక కంపెనీకి చెందిన సోయా విత్తనం సుమారు 150 ఎకరాలలో వేసిన అన్నదాత ఆ కంపెనీకి సంబంధించిన విత్తనమే మొలవక పోవడంపై అనుమానాలతో ఉన్నామని అన్నారు. వేరసి సోయా రైతులనుల ఆ కంపెనీ విత్తనాలు నట్టేట ముంచాయని అన్నారు.ఈ సందర్భంగా రైతు దిగాలుగా తన పంట పోలాల వైపు ఎదురు చూడడం చూస్తే అందర్నీ ఆలోచింపజేస్తున్న సంఘటన.ఈ విషయమై రైతులు సదరు డీలర్ వద్దకు వెళ్లి అడగగా కొంతమందికి వేరే కంపెనీ విత్తనాలు ఇచ్చి మిగతా రైతులకు మొండి చేయి చూపెట్టారని చేతులెత్తేసారని తెలిపారు.ఈ సదర్భంగా రైతులు మాట్లాడుతూ మండల వ్యవసాయధికారిణిని ప్రజాపక్షం ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా ఏవో కృష్ణవేణి,మాట్లాడుతూ ఇప్పటివరకు రైతుల నుండి మాకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదని ఎవరైనా ఫిర్యాదులు చేస్తే శాఖపరమైనన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మాకు న్యాయం జరిగేది ఎప్పడు..?

## అక్రమ కారుణ్య నియామకాన్ని రద్దు చేయాలని జే.ఉషారాణి ఫిర్యాదు పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గత రెండేళ్లుగా న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని నిర్మల్‌కు చెందిన బాధితురాలు జే.ఉషారాణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఓ కారుణ్య నియామకాన్ని రద్దు చే యాలని కోరుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె తెలిపారు.విరవాల్లోకి వేళ్తే మరణించిన ఎ.పోశెట్టి కుమార్తె ఎ.జ్యోతిని నిర్మల్‌లోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో కారుణ్య నియామ కం కింద ఉద్యోగంలో నియమించడం అక్రమమని ఉషారాణి ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం జ్యోతి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్నారని,ఈ నియామకాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.నియామకంలో అక్రమాలు.శ్రీమాతి ఎ జ్యోతి నియామకంలో పలు అక్రమాలు జరిగినట్లు ఉషారాణి స్పష్టం చేశారు.తేదీల వ్యత్యాసం : దరఖాస్తు తేదీ,మరణ తేదీ,మరియు ధ్రువీకరణ పత్రాల జారీ తేదీల్లో స్పష్టమైన వైరుధ్యాలున్నాయి. మరణం సంభవించకముందే దరఖాస్తు తేదీ కంటే ముందు లేదా చాలా ఆలస్యంగా ధ్రువీకరణ పత్రాలు జారీ అయినట్లు ఆధారాలున్నాయి.

**ధ్రువీకరణ పత్రాల జారీలో లోపాలు...**

నిర్మల్ నియామకానికి వర్తించన బాల్కొండ తహసీల్దార్ జారీచేసిన ధ్రువీకరణ పత్రాలు,అలాగే నిర్మల్ తహసీల్దార్ ద్వారా కాకుండా విఆర్ఓ ద్వారా జారీ అయిన కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ వంటి సమస్యలు ఉన్నాయి.జి.ఓ ఉల్లంఘన జి.ఓ నం 349 ప్రకారం,కారుణ్య నియామకానికి పెళ్లి కాని కుమార్తె మాత్రమే అర్హురాలు అయితే,నియమించబడిన ఎ. జ్యోతి 02.02.2006న వివాహం చేసుకున్నారు.ఇది ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం ఈ అక్రమ ని యామకాన్ని అధికారులు తక్షణమే పరిశీలించి, బాధ్యులపైచర్యలు తీసుకోవాలని ఉషారాణి ఉన్నతాధికారులను అభ్యర్థిస్తున్నారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని ఆమె స్పష్టం చేశారు.

# అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..



## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్..

**ప్రజాపక్షం/బైంసా :** పర్యావరణ పరిరక్షణ కు అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.మంగళవారం బైంసాలోని ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీ లో శ్యామ్ ప్రసాద్ బలిదాస్ దివస్ కార్యక్రమాల సందర్భంగా మండల బిజెపి ఆధ్వర్యంలో తులసి మొక్కల పంపిణి చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశ ప్రజలందరికి ఒకే దేశం ఒకే చట్టం ప్రజలందరికి ఒకే దేశం ఒకే చట్టం ఉండాలన్న ఉద్దేశంతో భారతీయ జన సంఘ్ ను స్థాపించిన ఘనత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేనన్నారు.ప్రధానమంత్రి మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి,బిజెపి నాయకులు సొలంకి భీమ్ రావ్,పెండ్ పెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మహిళలు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు..




**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మత్తు పదార్థాల వినియో తం అంధకారం అవుతుందని డ్రగ్స్,గంజాయి.కొకెన్,గ్రామీణ ప్రాంతాల్లో దొరికే తెల్ల కల్లు వంటి వాటికి దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రవీందర్ అన్నారు.మంగళవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో క్రమ శిక్షణ కలిగి చెడు అలవాట్లుకు లోను కాకుండా ఉండాలని ఉన్నతమైన లక్ష్యాలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని సూచించారు.విద్యార్థి దశలో సరైన క్రమ శిక్షణ లేకపోతే జీవితం నాశనం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రవీందర్,కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాలెపు కృష్ణ ,ఏజీఎంసి ఆనందం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల మత్తులో పడొద్దు..



**ప్రజాపక్షం/కుంటాల :** మాదక ద్రవ్యాల మత్తులో పడి ర్థులు,యువత బంగారు భవిష్యత్తును బలి చేసుకోవద్దని ఎస్సై అశోక్ అన్నారు.మంగళవారం యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కల్లూరు వాసవి విద్య సంస్థలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగాఈ అడుగులు వేయాలని సూచించారు.మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటిని తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతోపాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బోయి సాయిలు,గట్టుపల్లి శ్రీనివాస్, జానకి రావు,విద్యార్థి ని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..



**ప్రజాపక్షం/ముధోల్ :** ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముధోల్ సీఐ.జి.మల్లేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మాదకద్రవ్యాల దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాలకు యువత విద్యార్థులు దూరంగా ఉంటూ ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.మత్తు జీవితాలను చిత్తు చేస్తుందని పేర్కొన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాశాలలో,పాఠశాలల్లో విద్యార్థులు యువతకు అవగాహన కార్యక్రమాలను నిర్వహస్తున్నామని వెల్లడించారు.తమ పరిసరాల్లో మత్తు పదార్థాలను అక్రమంగా విక్రయిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.మత్తు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువత విద్యార్థులకు పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మూడు సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

ప్రజాపక్షం / ఆర్మూర్ : పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్‌లను బాధితులకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ మంగళవారం అందజేశారు. పట్టణానికి చెందిన అఖిల, ప్రశాంత్, వినంత్ సహలకు అందజేశారు. వివిధ ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు అప్పగించినట్టు ఆయన తెలిపారు. దీంతో సెల్‌ఫోన్ బాధితులు ఎస్‌హెచ్‌వోకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు డెస్క్ బెంచీల వితరణ

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలకు చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి, సుమారు ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఖరీదు గల 20డ్యూయల్ డెస్క్ బెంచీలను మంగళవారం వితరణ చేశారు. వీటిని పీడీ రాజేశ్వర్, న్యానవంది గణేష్‌ల ద్వారా పాఠశాలకు అందచేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో మోర్తాడ్ మండల విద్యా శాఖ అధికారి సమ్మిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల మోర్తాడ్ కాంప్లెక్స్ హెచ్ఎం ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బాలరాజు, రమణా చారి, ఉపాధ్యాయులు సాగర్, నరసింహమూర్తి, రవి, రాజ్ కుమార్, పీడీ శ్యామ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మి, సిఆర్‌పి లు సాయిరాం, సురేష్ లు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్‌ఎస్‌సీ బీసీ కాలనీలో గల పాఠశాలలో పీఆర్‌టీయు మోర్తాడ్ మండల అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మగ్గిడి ప్రవీణ్ తన సొంత డబ్బులు రూ. 3వేలు విలువ గల టై, బెల్టులు విద్యార్థులందరికీ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు విఠల్, మానస, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాపక్షం/మోర్తాడ్: రైతులకు ఇచ్చిన మాట ప్రకారం స్వల్ప కాలంలో రైతు భరోసాను పూర్తి చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల రాములు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసాను అందచేసి, రైతులలో ఆనందం నింపారన్నారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మొత్కు భూమన్న, సీడ్ డైరెక్టర్ రొక్కం మురళి, ఏఎంసీ డైరెక్టర్లు బూత్‌పురం మహిపాల్, నవీద్, ఆనంద్, గోపి, మనోజ్, అరుగుల రమేష్, కల్లెడ చిన్నయ్య, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు కోసం 29న ఛలో ఇందూరు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ప్రకటించిన పసుపు బోర్డు కోసం 29న ఛలో ఇందూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ ప్రాజెక్టు యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు ఛైర్మన్ వి.సత్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వస్తున్నారని ఉమ్మడి జిల్లాలోని పసుపు రైతులు ప్రజలు రాజకీయ పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి, పట్టుదలతో 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షని నెరవేర్చిన దేశ ప్రధాని మోదీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేసినందుకు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు బుల్లెట్ రాంరెడ్డి హర్షం వ్యక్తం చేస్తూనే పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం అనంతరం రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని రైతులు పెద్దసంఖ్యలో రావలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి..



ప్రజాపక్షం/ఎడపల్లి: రైతు వేదికల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించిన మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా రైతు భరోసా చెల్లింపులు చేసిందని, 9రోజుల్లో రూ. 9వేల కోట్లు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక శాఖ వాయువేగంతో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని ఎడపల్లి మండలంలోని ఎడపల్లి, జాన్కంపేట్ రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రైతు వేదికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొని వీక్షించారు. ఈ క్రమంలో టపాకాయలు కాల్చి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, రైతులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అన్నట్లుగానే 9రోజుల్లోనే రైతుల ఖాతాల్లోడబ్బులు జమ చేశారన్నారు. పంటలు వేసే సమయానికి ఈ డబ్బులు రైతులకు ఎంతో చేదోడువాదోడుగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని తెలిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సిద్ధిరామేశ్వర్, ఎడపల్లి సొసైటీ ఛైర్మన్ పోల మల్కారెడ్డి, నాయకులు రాధా కిషన్‌గౌడ్, ఎల్లయ్య యాదవ్, విజయ్‌గౌడ్, కిషోర్, కామప్ప, శంకర్ నాయుడు, శ్రీనివాస్, హన్మంత్ రెడ్డి, ఎఈఓ జ్యోతి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రైతుల పాలాభిషేకం



ప్రజాపక్షం/నిజాంసాగర్: మండలంలోని అచ్చంపేట్ జీపీ పరిధిలోని రైతు వేదిక భవనంలో రైతు భరోసా సంబరాలను మంగళవారం రైతులు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు సూచనల మేరకు రైతులు కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ మహేష్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశబూరు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చీకోటి మనోజ్‌కుమార్, నిజాంసాగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## యాదవ కులస్తులను కాంగ్రెస్ అణిచివేస్తుంది




30న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ యా దవ కులస్తులను అణిచివేస్తుందని రాజారాం యాదవ్ ఘాటు విమర్శించారు. యాదవులపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత చూపుతుందని రాష్ట్ర యాదవ సంఘం బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో యాదవ సంఘం ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి యాదవులను, మున్నూరుకాపులను ఇతర కులాలను అణిచివేస్తుందన్నారు. బీసీలను అణగదొక్కడమే సామాజిక న్యాయమా అంటూ ఆయన ప్రశ్నించారు. మంత్రివర్గంలో కార్పోరేషన్, పార్టీ పదవులలో యాదవులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడానికి హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద 30న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా మహాధర్నా చేపడుతున్నట్లు ప్రచారంలో యాదవ్ వెల్లడించారు. యాదవ కులస్తుల ఐకమత్యాన్ని చాటేలా చేపడుతున్న ధర్నాకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి యాదవ సోదరులు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. 30 హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మహిపాల్ యాదవ్, జిల్లా కన్వీనర్ బాపురావు యాదవ్, యాదవ సంఘం ప్రతినిధులు రాజన్న, జనార్ధన్, లింగన్న పాల్గొన్నారు.

## ఎడపల్లి అంగన్‌వాడీ 2లో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

ప్రజాపక్షం/ఎడపల్లి: ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని ఎడపల్లి మండలంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమ ఆవశ్యకతను తెలియచేస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఎడపల్లి అంగన్‌వాడీ 2కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సెక్టార్ సూపర్ వైజర్ విజయరాణి స్వయంగా మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల ప్రాముఖ్యతను ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటడం ద్వారా పర్యావరణానికి మనం చేయగలిగిన గొప్ప సేవ ఇది. ఇది కేవలం మొక్క నాటడం మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే దిశగా మనం వేసే అడుగు అని విజయరాణి అన్నారు. ఇది పిల్లలకు పర్యావరణ స్పృహను పెంపొందించడంలో తోడ్పడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని విజయరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, స్థానిక ప్రజలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జర్నలిస్టు మరణం కలిచివేసింది

ప్రజాపక్షం/నిజాంసాగర్: సీనియర్ జర్నలిస్టు, ఈనాడు పత్రిక వరంగల్ ప్రతినిధి జీడిపల్లి దత్తురెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పేర్కొన్నారు. గుండెపోటుతో ఆయన మరణించడంతో ఆయన స్వగ్రామం పిట్లం మండలంలోని మద్దెలచెర్వు గ్రామంలో మంగళవారం అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొని దత్తురెడ్డి పాడెను మోశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

-ఎంపిడివో గంగుల సంతోష్‌కుమార్

ప్రజాపక్షం/ భీమ్‌గల్: మహిళలు అన్ని రంగాలలో రాణించడంతో పాటు ఆర్థికంగా ఎదగాల ఎంపిడివో గంగుల సంతోష్ కుమార అన్నారు.మంగళవారం నాడు మహిళ సమాఖ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతు మహిళలు బ్యాంకు లికేజిల ద్వారా శ్రీనిధి లోన్లు తీసుకోని ఆదాయాన్ని పొందాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు స్రీనిధి లోన్లను అందించాలన్నారు.మహిళ సంఘాల సభ్యులు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకోని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోని ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం రవీందర్,సీసీలు శ్రీనివాస్,నరేష్,లలిత మహిళ సంఘాల సభ్యులు,వివో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆచార్యుడిగా డా.సతీష్

ప్రజాపక్షం/ భీమ్‌గల్: వాణిజ్య విభాగంలో తెలంగాణ ప్రభుత్వం 2024కు గాను ఉత్తమ ఆచార్యునిగా ఎన్నుకున్నట్లు డా,సతీష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ యూనివర్సిటి ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిగిన వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని నిర్వహించారని.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా బాలకృష్ణరెడ్డి హజరయ్యారని ఆయన చేతుల మీదుగా మెమెంటో,శాలువాతో సన్మానించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా యునివర్సిటి ఆచార్యులు తదితరులు డా,సతీష్‌ను అభినందించారు.

## యవత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాపక్షం/ భీమ్‌గల్:యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని భీమ్‌గల్ ఎస్ఐ జి.మహేష్ కళాశాల విద్యార్థులకు సూచించారు.మంగళవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖా అధ్వర్యంలో గంజాయి మరియు మత్తు పధార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు గంజాయి,డ్రగ్స్,కల్తీ కల్లు సేవించడం ద్వారాఅనేక అనారోగ్య సమస్యలతో పాటు మానసికస్థితి దెబ్బతినడంతో పాటు మతిస్తిమితం కోల్పోతారని వివరించారు.యువత మత్తు పదార్థాల జోలికి పోకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది జయపాల రెడ్డి, సిబ్బంది,ఐసిడిఐస్ సిబ్బంది తదితరులు హజరయ్యారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రైతు భరోసా సంబురాలు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు

**ప్రజాపక్షం/గంగాధర:**రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులు ఏం సాధించారని రైతు భరోసా సంబురాలు చేసుకుంటున్నారంటూ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసినందుకా? పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకా? సన్నవడ్లకు బోనస్ ఇస్తామని మోసగించినందుకా? మహిళలకు ఇరవై ఐదు వందల ఇస్తాని ఎగ్గొట్టినందుకా? పెళ్లైన ఆడబిడ్డకు తులం బంగారం ఇస్తామని మోసం చేసినందుకా? సంబరాలు అంటూ ప్రశ్నించారు.



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొం దేందుకే ఈ రైతు భరోసా డ్రామా అని ధ్వజమెత్తారు. గత కెసిఆర్ ప్రభుత్వం వరుసగా రైతు బంధు అందించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎగ్గొట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ఒకసారి రైతు భరోసా వేసి సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మార్పు అంటే గత ప్ర భుత్వంలో ఉన్న పథకాలను మార్చారు తప్ప రాష్ట్రంలో కొత్తగా ఏ మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. కేవలం స్థా నిక సంస్థల ఎన్నికల్లో తిరిగి ఓట్లు పొందేందుకే ఈ రై తు భరోసా వేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కెసిఆర్ హయాంలో పదేళ్ల రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ప్రతి చెరువు జలకళలాడిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చెరువులు, కుంటు ఎండిపోయి ఎక్కిరిస్తున్నాయని పేర్కొన్నారు. రైతు భరోసా పేరుతో రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. గత ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము రూ.20 వేల కోట్లకు పైనే ఎగ్గొట్టి ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి రైతులకు మేలు చేసినట్లు ఫోజు కొడుతున్నారని ఆరోపించారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోవడం అన్యాయమన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొందపెట్టడం ఖాయమన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ప్రజలు తగిన గుణపాఠం తప్పదన్నారు.

# మోదీ పాలన స్వర్ణయుగం

## బిజెపి మండల అధ్యక్షులు శేఖర్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని,జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు చెవుల మద్ది శేఖర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ.నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన స్వర్ణయుగం లాంటిదని ఆయన పేర్కొన్నారు. 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని,తెలంగాణకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. బిజెపి సీనియర్ నాయకులు కట్ల మహేష్ సింహాచలం సత్యం ముసలి కొమురయ్య మండల ఉపాధ్యక్షులు. కట్ల క్రాంతి మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్,దూసప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాతో రైతులకు మేలు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**రైతు భరోసాతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ అన్నారు. రైతు భరోసా క్రింద పంట కాలానికి పెట్టుబడి సాయం అందించాలనే లక్ష్యంతో ఎకరానికి 6వేల రూపాయాల చొప్పున 15 ఎకరాల వరకు 9 వేల కోట్ల రూపాయలను 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# డిపిఒకు సమ్మె నోటీసు అందజేత

**ప్రజాపక్షం/అంతర్గాం :** కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్స్ జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు జులై 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సమ్మె నోటీసును అంతర్గాం ఎమ్పీడీవో ద్వారా పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారికి అందజేసినట్లు యూనియన్ మండల కన్వీనర్ అడారి నర్సింగరావు, మండల అధ్యక్షులు తూడూరి శ్రీనివాస్‌గౌడ్, నాయకుడు వి.శ్యామ్‌లు తెలిపారు. చట్ట వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్‌ల అమలును తక్షణం రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొంటారని నోటీసు ద్వారా తెలియపరిచినట్లు వారు తెలిపారు.

# మాట తప్పని మడమ తిప్పని సిఎం రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సతీష్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** మాట తప్పని మడమతిప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్ కొనియాడారు.ఆయన నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపా సులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి రైతు సంబరాలు ఘనంగా నిర్వ హించారు. అనంతరం బ స్టాండ్ వరకు ర్యాలీ గా వెళ్లారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుం టున్నారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజల మనసు గెలుస్తు న్నారని అన్నా రు. 70 లక్షల మంది రైతులకు



9రోజుల్లో 9 వేల ఓట్ల రూపాయల రైతు భరోసా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం, ప్రశంసనీ యమని ఆయన వెల్లడిం చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్ నాయక్ దామోదర్ రావు, కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పన్నాల రాములు, బిరుదు కృష్ణ, పొన్నం చంద్రయ్య గౌడ్,అమిరీశెట్టి రాజలింగు, మీసా సత్యనారాయణ, తొర్రికొండ ప్రభాకర్, నన్ను బయ్,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా టియుడబ్ల్యుజె రాష్ట్ర ఉపాధ్యక్షుడి కూతురు రిసెప్షన్

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేసిన ప్రముఖులు

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా చిన్న కుమార్తె వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కరీంనగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు గులాం రబ్బాని కుమారుడైన అఫ్రోజ్ యస్దాని తో లాయక్ పాషా కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత ఆనవాయితీగా నిర్వహించే రిసెప్షన్ (వలీమా) వేడుకలు సైతం ఘనంగా జరిగాయి. కరీంనగర్ పట్టణంలోని ఐబీఏ గార్డెన్స్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు మాజీ శాసనసభ్యులు సుంక రవి శంకర్ , జిల్లా వైద్యాధికారి మహేష్ రావు లతోపాటు పెద్ద సంఖ్యలో న్యాయ



వాదులు, జర్నలిస్టులు, వైద్యులు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రిసెప్షన్ పార్టీలో పెళ్లి కుమారుడు అఫ్రోచ్ యస్దాని మహమ్మద్ కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే ను కలిసిన జిల్లా డైరెక్టర్ లు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లాలో ఉన్న మత్స్య కార్మికుల అభివృద్ధికి తోడ్పడాలని, దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను కలిసి, మత్స్యకారులు ఎదుర్కొంటున్న పరిష్కరించాలని జిల్లా డైరెక్టర్ లు కోరారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో మత్స్య కార్మికులకు గత ప్రభుత్వం హయాంలో భవనం నిర్మాణానికి భూమి కేటాయించడం జరిగిందని అది ఇప్పటివరకు పురోగతి లేకపోవడంతో దాన్ని వెంటనే జిల్లా మత్స్య కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల సంఘం జిల్లా డైరెక్టర్ లు ఎమ్మెల్యే ను కోరారు. అలాగే సొసైటీ సభ్యత్వాలు కావడంలేదని, అధికారులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, చేప పిల్లలు బదులుగా నగదు రూపాయలను బ్యాంకు ఖాతాలో జమ చేయవలసిందిగా కోరారు.మత్స్యకారుల కమ్యూనిటీ హాల్ గురించి వివరించారు.అనంతరం



ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ ద్వారా చర్చించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ లు, బలవేణి వీరస్వామి, సీట్ల శ్రీనివాస్. శ్రీకాంత్. పొలవేని మొండయ్య, పిట్టల రవి, ఓదెల మాజీ వైస్ ఎంపీపీ. పిట్టల రవికుమార్, మాజీ ఎంపీపీలు మత్స్యకారులు చొప్పరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్శేడ్ రైతు వేదికలో కలెక్టర్



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలోని రైతు వేదికలో కలెక్టర్ పమేలా సత్పతితో పాటు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. కేవలం 9 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రూ.9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రైతు భరోసా సంబరాలలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా దుర్శేడ్ రైతు వేదికలో రైతులతో కలిసి సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం రైతు వేదిక పరిసరాల్లో మొక్కలు నాటారు. పాక్స్ చైర్మన్ తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/అంతర్గాం :** రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, సన్నగింజలు వేసిన వారికి బోనస్, రైతు భరోసా పథకం కింద ఆర్థిక సాయం అందిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. మంగళవారం అంతర్గాం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు పెండ్రు హన్మాన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుపండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. రాబోయే కాలంలో కూడ రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మద్ది తిరుపతిగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్యయ్యగౌడ్, నాయకులు కొదురుపాక పవన్, సింగం కిరణ్‌గౌడ్, దుర్గెట్టి శ్యామ్, బరుపటి శ్రీనివాస్, మెరుగు కుమార్, తమ్మనవేని కోటి, ఊరేటి మహేష్, వేముల కనకయ్య,అల్లెనేరడి కనకయ్య, జూల లింగయ్యలు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు భరోసా సంబరాలను కాంగ్రెస్ నాయకులు, రైతులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 8 రోజులలో రాష్ట్రంలోని ప్రతి రైతు కు ఎకరాకు 12 వేల చొప్పున రైతు భరోసా నిధులను ప్రతి ఒక్కరి ఖాతాలో జమా చేయదంతో రైతు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కేశవపూర్ మాజీ ఉపసర్పంచ్ నల్ల రామ రాజు, మార్కెట్ డైరెక్టర్ గణేష్, అధికారులు ఏవో రాజకుమార్, ఏఈ ఓ వినోద్, రైతులు మహిళలు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం / ధర్మపురి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైనా రైతు భరోసా పథకంలో రైతులందరికి నేరుగా వారి అకౌంట్‌లో రూ.లు 12వేల ను రైతు ఖాతాలో జమ చేయడంతో రైతుల కళ్లలో ఆనందం నెలకొందని, రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, జగిత్యాల జిల్లా ధర్మపురి మండల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదినా రైతు ఖాతాల్లో రైతు భరోసా జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కుంట సుధాకర్, సుముఖ్, వొజ్జల లక్ష్మ ణ్, అస్తెట్టి శ్రీను, రఫీయొద్దీన్, షబ్బీర్, ఏ. మహేందర్, సీపతి సత్యం, గరిగె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకళ్ళలో ఆనందోత్సవాలు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా నిధులు రైతుల కళ్ళలో ఆనందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నింపారు.రైతుల ఖాతాలో పదిహేను ఎకరాలలోపు భూమి ఉన్న వారికి కూడ తమ ఖాతాలో భరోసా డబ్బులు రావడం పట్ల ఎల్లారెడ్డిపేటలో రైతులు, కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబురాలు జరిపారు. మంగళవారం రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా రైతునేస్తం సభను నిర్వహించారు. రైతులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించడం గర్వించదగిన విషయమన్నారు. ప్రభుత్వ పిలుపు మేరకు రైతులు సంబురాలు చేసుకోవాలని పిలుపునివ్వగా పండగ వాతావరణం నెలకొంది.పాతబస్టాండ్ వద్ద టపాసులు పేల్చి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయానికి పెట్టుబడి నిధులు అందించడం అభినందనీయమన్నారు. గత రబీ సీజన్‌లో కొంత జాప్యం జరిగినా ఖరీఫ్ సీజన్ కు ప్రజాప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు రైతు భరోసా డబ్బులు జమ అయ్యాయి.ఎటువంటి పరిమితులు లేకుండా ఇస్తామన్న ఇచ్చిన మాట మేరకు రైతు బరోసా డబ్బులు జమ అయ్యాయని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు.ఎకరాకు ఆరువేల చొప్పున జమఅవుతాయని కలెక్టర్ వివరించారు.అనర్హుల ఏరివేత,అర్హుల ఖాతాలో డబ్బులు అవుతాయని సీఎం ప్రకటించిన విషయం విధితమే. రైతుల విజయోత్సవ సభకు రాజన్న సిరిసిల్లా జిల్లాకలెక్టర్ హాజరుకాగా ఏఎంసీ చైర్మెన్ సబేరబేగం,గౌస్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగగిరిధర్‌రెడ్డి,మండలద్యక్షులు దొమ్మట నర్సయ్య,లక్కామ్మరెడ్డి,మర్రి శ్రీనివాస్.సాహెబ్,తహసీల్దార్ సుజాత, రెవిన్యూ అధికారులు ప్రజాపరిషత్ అధికారులు సంబంధిత అధికారులువ్యవసాయ అధికారి,లింగంగౌ డ్, రాజెందర్,కిషన్,రైతులుసిబ్బంది హాజరయ్యారు.

## ఆకలి తీర్చే అన్నదాతకు ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ,ఎస్సీ ,ఎస్టి ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి ణ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులు పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని విశ్వసించిన ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 49 లక్షల 39 వేల ఒక 111ఎకరాలకు 9 రోజులలో రూ.9 వేలకోట్ల రూపాయలు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.మండల కాంగ్రెస్ట అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,వైస్ చైర్మన్ పుర పాటి రాజిరెడ్డి ,ఎంపీడీవో రామ్ రెడ్డి ,మండల ప్రత్యేక అధికారి ,వ్యవసాయ శాఖ అధికారులు మాజీ సర్పంచ్ లు పురం శెట్టి వెంకటేష్ ,చిర్ర గంగాధర్ ,దాసరి తిరుపతి గౌడ్ ,కొండ వెంకటేష్ గౌడ్ ,ఆవు నూరి శ్రీధర్ ,రాపల్లి గంగన్న ,ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రశ్రేణిలో నిలుపుతాం

**ప్రజాపక్షం/ ముత్తారం :** మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రశ్రేణిలో నిలుపుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో రైతు భరోసానిధులు తొమ్మిది రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా రైతు భరోసా పండుగ సంబరాలు బాణసంచా పేల్చి,స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఉన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు పెద్దపీట వేస్తున్నారని,రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మంథని నియోజక వర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ద్రుడ నిశ్చయంతో మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారని అన్నారు.పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,ముత్తారం తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివకుమార్,మాజీ ఎంపీటీసీ నెత్తెట్ల భారతలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి




**ప్రజా పక్షం/ వేములవాడ:** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలుర), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలుర)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు వద్దు. అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

## బిజెపి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శిగా కుమార్

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన కందునూరి కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి కమిటీని ప్రకటించారు. నూతనంగా నియామకం అయిన కందునూరి,కుమార్ మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల తో పాటు సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డికి ఇతర నాయకులకు కందునూరి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి అప్పగింత

**ప్రజాపక్షం/చొప్పదండి:** నూతన సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్)తో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను వెతికి పట్టుకోవడంలో చొప్పదండి పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన కళ్లెం బాపు రెడ్డి, పులిపాక ప్రభాకర్‌లు గత నెలలో ఒకరు, ఈ నెలలో ఒకరు పోగొట్టుకున్నారు. స్థానిక పోలీసులను ఆశ్రయించి తమ ఫోన్‌లు పోయాయని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన చొప్పదండి పోలీసులు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటి రిజిస్టర్ అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్‌ఫోన్లను వె తికి పట్టుకున్నారు. బాధితులైన కళ్లెం బా పురెడ్డి, పులిపాక ప్రభాకర్‌లకు మంగళవారం పోలీస్ స్టే షన్‌కు పిలిపించి ఫోన్‌లను ఎస్సై నరేష్ రెడ్డి, ఏఎస్ఐ సమ్మయ్యలు స్వయంగా అందజేశారు. ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన టీం మహిళా కానిస్టేబుల్ శ్రీజను ఎస్ఐ అభినందించారు. ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా వారి ఫో న్ పోగొట్టుకున్నా, దొంగతానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలన్నారు.

## బోధనేతరుల పోస్టుకు ఆహ్వానం


### జిల్లా విద్యాధికారి వినోద్‌కుమార్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని అల్మాస్పూర్ కేజివిబి విద్యాలయంలో అసిస్టెంట్ వంట మనిషికి దరఖాస్తుకు ఆహ్వానం పలుకుతున్నట్టు రాజన్నసిరిసిల్లా జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ మీడియాతో పేర్కొన్నారు.మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## రైతుల ఖాతాలలో రైతు భరోసా నగదు జమ

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా లక్షా 48 వేల 739 రూపాయలు రైతుల ఖాతాలలో 189 కోట్ల 37 లక్షల పది వేల 233 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయలు రైతు భరోసా అందించవలసి ఉండగా లక్షా 52 వేల 621 మంది రైతులకు సంబంధించి 198 కోట్ల 96 లక్షల 63 వేల 519 రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగింధని తెలిపారు. లక్షా 48 వేల 739 రైతుల ఖాతాలలో 189 కోట్ల 37 లక్షల 10 వేల 233 రూపాయలు జమ చేయడం జరిగిందని వివరించారు.

## వాటర్ ట్యాంకు ఎక్కి పారిశుద్ధ్య కార్మికుడి నిరసన



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడు పర్లపల్లి మల్లేష్ గత 15 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు. తన తర్వాత విధుల్లో చేరిన కొందరు కార్మికులను పర్మినెంట్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో మనస్తాపం చెంది శ్రీరాములపల్లి గ్రామంలోని వాటర్ ట్యాంకు ఎక్కి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని నిరసన తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఇల్లందకుంట ఎస్ఐ దీపక్ కుమార్, సిబ్బంది అక్కడికి చేరుకుని బాధితుడికి నచ్చజెప్పి అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని కిందకి దింపి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ నేతల రైతు భరోసా సంబరాలు

**ప్రజాపక్షం/రామడుగు:** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిన సంధర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ ఆద్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం రైతు భరోసా సంబరాలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) మంజూరు చేయించినందుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. మాజీ ఎంపిపి వీర్ల నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గోపాల్, నాయకులు బొమ్మెరవేణి తిరుపతి, కర్ణ శీను, లక్ష్మ ణ్, అనిల్, బాపురాజు, అంజయ్య, భువన్ కుమార్, అజయ్, రవి, ఆసిఫ్, స్వామి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జవ్వాజి అజయ్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/చొప్పదండి:** మాదక ద్రవ్యాల నివారణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం చొప్పదండి పట్టణంలోని గీత ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో యాంటీ డ్రగ్స్‌పై చొప్పదండి పోలీసుల ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సంబంధిత స్లోగన్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా పోటీలో ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం విధ్యార్థులతో మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా యాంటీ డ్రగ్స్‌పై ప్రార్థన చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పాఠశాల డైరెక్టర్ లింగారావు, బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## రైతువేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, కాచాపూర్, మెట్టుపల్లి రైతు వేదికలలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమానికి రైతులు హాజరై వీక్షించారు. రైతు భరోసాపై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. కే తహసీల్దార్ సురేఖ, కాచాపూర్ రైతు వేదికలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మెట్టుపల్లి రైతు వేదికలో ఏవో వెంకటేష్‌తో పాటు ఏఈవోలు, రైతులతో కలిసి రైతు భరోసాపై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.

## సింగరేణి విద్యార్థులు జాతీయ స్థాయి రింగ్ బాల్ పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం / మందమర్రి :** స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రింగ్ బాల్ పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని, ఇప్పుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూలై 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఎనిమిదో జాతీయ స్థాయి రింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఈ విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికైన వారిలో జాహ్నవి, అభినయశ్రీ, కావ్యశ్రీ, ఆంజనేయశ్రీ, వర్ష, చంద్రశేఖర్, దుర్గతని, సోను ఉన్నారని పాఠశాల కరస్పాండెంట్ ఎస్. శ్యాంసుందర్, ప్రిన్సిపాల్ జయ పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రదర్శన కనబరిచి, భవిష్యత్తులో భారత జట్టులో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అద్భుతమైన ప్రతిభను చూపిన విద్యార్థులు, రాబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి పాఠశాలకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.